మా కలం.. మీ గళం..

# మన గళం

RNI : APTEL/ 2017/74310

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 54 | శనివారం | 26 - 07 - 2025 | పేజీలు: 8 | వెల: 4


## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని




3లో..

### ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను

# కొట్టివేసిన సుప్రీంకోర్టు

**నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని 2022లో పిటిషన్ దాఖలు**

మన గళం, న్యూఢిల్లీ : ఏపీ, తెలంగాణ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో



కూడిన ధర్మాసనం ఈ రోజు విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం

2 లో..



## మనకు హైబ్రిడ్ వారియర్స్ అవసరం

మన గళం, న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్‌పై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుందన్నారు. దేశ సైనిక సంసిద్ధత విషయంలో మన సన్నద్ధత స్థాయి చాలా ఎక్కువగా ఉండాలన్నారు. మనం 24 గంటలు.. 365 రోజులు సిద్ధంగా ఉండేలా సన్నాహాలు ఉండాలన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన రక్షణ సదస్సులో సీడీఎస్ జనరల్ చౌహాన్ మాట్లాడారు. యుద్ధ పరిస్థితుల్లో భవిష్యత్‌లో ఒక

2లో..



### దక్షిణాసియాలో మరో

# యుద్ధం..

**ఇరు దేశాల మధ్య ముదురుతున్న ఘర్షణలు**

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: థాయ్‌లాండ్, కంబోడియా సైనికుల మధ్య సరిహద్దు వెంబడి శుక్రవారం తెల్లవారుజామున రెండో రోజు కూడా ఘర్షణలు తీవ్రమయ్యాయి. కంబోడియా సైన్యం ఆర్టిలరీ, రాకెట్లతో భారీ ఆయుధాలను ఉపయోగించినట్టు థాయ్‌లాండ్ సైన్యం పేర్కొంది. ఈ సరిహద్దు వివాదం కారణంగా ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రజలు నిరాశ్రయులయ్యారు. మరణాల సంఖ్య పెరుగుతోంది. థాయ్‌లాండ్ సైన్యం కథనం ప్రకారం.. కంబోడియా దళాలు ఫీల్డ్ ఆర్టిలరీ,

2లో..



### డ్రోన్ నుంచి క్షిపణి పరీక్ష

# విజయవంతం




- కర్నూలులోని ఎన్‌ఓఏఆర్‌లో ప్రతిష్ఠాత్మక పరీక్ష
- డీఆర్డీవో, క్షిపణి అభివృద్ధి భాగస్వాములను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్
- 'ఎక్స్' వేదికగా ఫొటోను పంచుకున్న కేంద్ర మంత్రి
- డ్రోన్ మిసైల్ ప్రయోగంపై చంద్రబాబు హర్షాతిరేకాలు

మన గళం, అమరావతి : డ్రోన్ నుండి క్షిపణి ప్రయోగాన్ని విజయవంతంగా పరీక్షించినట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ పరీక్ష ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గల నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్‌ఓఏఆర్)లో జరిగింది. ఈ ప్రయోగానికి సంబంధించిన ఫొటోను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. డీఆర్డీఓ, ఈ క్షిపణి అభివృద్ధి మరియు తయారీలో భాగస్వాములైన ఎంఎస్ఎంఈలు, స్టార్టప్స్‌లను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. సంక్లిష్టమైన సాంకేతికతను అర్థం చేసుకోవడంతో పాటు ఉత్పత్తి చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉందని ఈ పరీక్ష నిరూపించిందని ఆయన పేర్కొన్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని యూఏవీ లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)-వీ3గా వ్యవహరిస్తున్నారు. అయితే, దీని సాంకేతిక వివరాలను వెల్లడించలేదు. గతంలో డీఆర్డీవో పత్రాలు, బహిరంగ సమాచారం ప్రకారం గతంలో పరీక్షించిన యూఎల్‌పీజీఎం-వీ2 వేదికపైనే దీనిని అభివృద్ధి చేశారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలోని డీఆర్డీవోకు చెందిన ఎన్‌ఓఏఆర్ పరీక్ష కేంద్రాన్ని దీని కోసం ఎంచుకున్నారు. గతంలో కూడా ఇక్కడ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించేందుకు ఇదే వేదికను ఉపయోగించారు. ఈ ఆయుధం ఫిక్స్‌డ్‌వింగ్ మానవరహిత విమానాలను కూల్చివేయడానికి ఉపయోగిస్తారు.

**-డ్రోన్ మిసైల్ ప్రయోగంపై చంద్రబాబు హర్షాతిరేకాలు**

కర్నూలులోని టెస్టింగ్ రేంజ్‌లో డీఆర్‌డీఓ డ్రోన్ ద్వారా మిసైల్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. మన దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థ వృద్ధికి దోహద పడటం ఆంధ్రప్రదేశ్ కు గర్వంగా ఉందని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నేషనల్ ఓపెన్ ఏరియా రేంజ్ లో లాంచ్డ్ ప్రెసిషన్ గైడెడ్ క్షిపణి పరీక్ష విజయవంతం చేసిన శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలకు అభినందనలు తెలిపారు. మన దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని చంద్రబాబు అభివర్ణించారు. విజయం ఆత్మనిర్భర్ భారత్ నిజమైన స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చంద్రబాబు అన్నారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ట్వీట్ కు ప్రతిస్పందనగా చంద్రబాబు ఈ సందేశమిచ్చారు.





### విజయవాడ మెట్రో రైలు

## పనుల్లో ముందడుగు

- నేడే టెండర్లు
- ప్రాజెక్టుకు రూ.10,118 కోట్ల వ్యయం అవుతుందని అంచనా
- 40 శాతం పనులకు టెండర్లు

మన గళం, విజయవాడ : విజయవాడ నగరానికి మణిహారంగా భావిస్తున్న మెట్రో రైలుకు సంబంధించి శుక్రవారం (నేడు) కీలక అడుగు పడనుంది. రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలవనుంది. వైఎస్సార్సీపీ హయాంలో పక్కన పెట్టిన ఈ ప్రాజెక్టుకు కూటమి ప్రభుత్వం రాకతో ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టుకు రూ. 10,118 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. ఇందులో 40 శాతం పనులకు ప్రస్తుతం టెండర్లు పిలవనున్నన్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం వ్యయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరించనున్నాయి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా

2లో..



### అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్లకు

# ఫోన్ చేయండి

**- వాతావరణ పరిస్థితులపై మంత్రి అనిత సమీక్ష**

మన గళం, అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత వాతావరణ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, సిబ్బందితో ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. వాయుగుండం

2లో..

## సంతాప సభలో పాల్గొన్న పలువురు నేతలు




మన గళం,విజయవాడ : విజయవాడలో శుక్రవారం సీనియర్ నటుడు,పద్మశ్రీ పురస్కార గ్రహీత కోటా శ్రీనివాసరావు సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్,ఆరోగ్య శఆఖ మంత్రి సత్యకుమార్,మాజీ మంత్రి,ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ,బిజేపీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ మధుకర్ జీ,తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కోటా శ్రీనివాసరావు చిత్ర పటానికి పులమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ కోట శ్రీనివాసరావు కేవలం నటుడిగానే కాదు రాజకీయ నాయకుడిగా, శాసనసభ్యుని గానూ నిబద్ధతతో పనిచేశారన్నారు. తెలుగు భాష, సంస్కృతి కోసం ఆయన పరితపించారన్నారు. కోటా శ్రీనివాసరావు మరణం సినిమా, నాటక రంగానికి తీరని లోటన్నారు.



### రివిజన్ పిటిషన్

# కొట్టివేత

మన గళం, అమరావతి : ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో షాక్ తగిలింది. ఓఎంసీ కేసులో తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసులో శ్రీలక్ష్మిని దోషిగా తేల్చింది. న్యాయస్థానం తీర్పుతో శ్రీలక్ష్మిని సీబీఐ విచారించనున్నారు. ఓబుళాపురం మైనింగ్ వ్యవహారం 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదలైందని.. లీజు వ్యవహారంలో శ్రీలక్ష్మి అధికారిక దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు. లీజు కేటాయింపులో నిబంధనలు

2 లో..

# ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల మిగతా రాష్ట్రాల నుంచి కూడా నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. కేంద్రపాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాలలో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, విపక్షం కాదని చెబుతూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# దక్షిణాసియాలో మరో యుద్ధం..



బీఎం-21 రాకెట్ సిస్టంలను ఉపయోగించి బాంబు దాడులకు దిగాయి. థాయ్ దళాలు యుద్ధ వ్యూహానికి అనుగుణంగా స్పందించాయి. గత దశాబ్దంలో జరిగిన అత్యంత తీవ్రమైన సరిహద్దు ఘర్షణల కారణంగా నాలుగు సరిహద్దు ప్రావిన్స్‌ల నుంచి 100,000 మందికి పైగా ప్రజలను దాదాపు 300 తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలకు తరలించారు. థాయ్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం ఈ ఘర్షణలలో మరణాల సంఖ్య 14కు చేరింది. వీరిలో 13 మంది పౌరులు, ఒక సైనికుడు ఉన్నారు. ఈ సంక్షోభంపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నేడు అత్యవసర సమావేశాన్ని నిర్వహించనుంది. తక్షణమే కాల్పుల విరమణకు ప్రపంచ దేశాలు పిలుపునిచ్చాయి. థాయ్ భూభాగంపై కంబోడియా రాకెట్లు, ఆర్టిలరీని ప్రయోగించగా.. థాయ్‌లాండ్ ఎఫ్-16 ఫైటర్ జెట్లను ఉపయోగించి సరిహద్దు ఆవల సైనిక లక్ష్యాలపై దాడులకు దిగింది. ఐదుగురు థాయ్ సైనికులు ల్యాండ్‌మైన్ పేలుడులో గాయపడటంతో కంబోడియా రాయబారిని థాయ్‌లాండ్ బహిష్కరించింది.

# ఇండియన్స్‌కు జాబ్స్ ఇవ్వొద్దు



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: గూగుల్, మైక్రోసాఫ్ట్, వంటి భారీ టెక్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడం ఆపి, అమెరికన్లపై దృష్టి పెట్టాలని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బలమైన సందేశం పం పారు. ఆయన బుధవారం వాషింగ్టన్ డీసీలో జ రిగిన ఏఐ సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్య లు చేశారు. టెక్ కంపెనీల గ్లోబలిస్ట్ మైండ్‌సెట్ ను ఆయన విమర్శించారు. చాలా మంది అమెరికన్లు తమను పట్టించుకోవడం లేదన్న భావన లో ఉన్నట్టు పేర్కొన్నారు. దేశంలో లభించిన స్వేచ్ఛను వాడుకొని చాలా టెక్ కంపెనీలు ఇత ర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. తన పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయని చెప్పారు. “ మన దేశం లోని చాలా భారీ టెక్ కంపెనీలు చైనాలో కంపెనీలు నిర్మిస్తూ భారతీ య ఉద్యోగులను నియమించుకుంటూ ఐర్లాండ్‌ను అడ్డం పెట్టుకుని తక్కువ లాభాలు చూపు తూ స్వేచ్ఛను అనుభవించాయి. ఆ విషయం మీకు తెలుసు. అక్కడి ప్రజల అవకాశాలను ప ట్టించుకోకపోవడం నిర్లక్ష్యం చేయడం వంటివి చేశారు. ట్రంప్ పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయి. ఏఐ రేసులో విజయం సాధించాలంటే సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశ భక్తి అవసరం. ఇక్కడ ఉన్న టెక్నాలజీ కంపెనీలు మొత్తం అమెరికా కోసమే . దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తూ పనిచేయాలి. మీరూ అది చేయాలి. అదే నేను కోరుతున్నాను” అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సదస్సులో ట్రంప్ మేథకు సంబంధించి మూడు కీలక ఆదేశాలపై సంతకాలు చేశారు. ఏఐకు ఉన్న ఆటంకాలను తొలగించడం, అభివృద్ధిని వేగవంతం చేయడం, ఇక ప్రభుత్వ నిధులు పొందుతున్న సంస్థలు తయారు చేసే ఏఐ టూల్స్ రాజకీయంగా తటస్థ వైఖరితో ఉండేలా చూడటం వంటి అంశాలున్నాయి.

# రష్యాలో కుప్పకూలిన విమానం

మన గళం డెస్క్ : రష్యాకు చెందిన ఏఎన్-24 విమానం రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి చైనా సరిహద్దుల్లోని తూర్పు ప్రాంతంలో కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో దాదాపు 49 మంది వరకు ప్రయాణికు లు ఉన్నారని తెలుస్తోంది. తొలుత విమానం అదృశ్యమైనట్టు వార్తలు రాగా, కాసేపటి క్రితమే కూలిపోయిందని అధికారులు నిర్ధరించారు. రష్యన్ వార్తా కథనాల ప్రకారం, గురువారం తెల్లవారుజామున 49 మంది ప్రయాణికులతో వెళ్తున్న రష్యా విమానం తొలుత అదృశ్యమయ్యింది. సైబీరియా చెందిన అంగారా ఎయిర్‌లైన్స్ ఏఎన్-24 విమానం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్దిసేపట్లో ల్యాండింగ్ అయ్యే సమయానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లతో విమనానికి సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన యంత్రాంగం వెంటనే ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టింది.

# మనకు హైబ్రిడ్ వారియర్స్ అవసరం



సైనికుడు సమాచారం, సాంకేతికతతో పాటు యోధుడిలాంటి పోరాట నైపుణ్యాలను కలిగి ఉండాలని పేర్కొన్నారు. సైన్యం 'శాస్త్ర' (యుద్ధం), శాస్త్ర' (నాలెడ్జ్) రెండింటినీ నేర్చుకోవడం అవసరమన్నారు. మారుతున్న ఆధునిక యుద్ధ వ్యూహాలపై సైతం ఆయన స్పందించారు. నేటి యుద్ధాలు సంప్రదాయ సరిహద్దులకే పరిమితం కాదని.. సాంకేతికంగా చాలా సంక్లిష్టంగా మారాయన్నారు. దీన్ని మూడో సైనిక విప్లవంగా అభివర్ణించారు. నేటి యుద్ధం ఇకపై తుపాకులు, ట్యాంకులకే పరిమితం కాదని అన్నారు. మూడు స్థాయిల యుద్ధాల్లో ప్రావీణ్యం అవసరం పేర్కొన్నారు. భూమి, నీరు, గాలితో పాటు సైబర్ వంటి కొత్త యుద్ధ భూమిలో సమర్థవంతంగా ఉండాలన్నారు. డ్రోన్, సైబర్, నరేటివ్ వార్, కంజెక్టివ్ వార్ ఫేర్, అంతరిక్షంతో అనుసంధానమైన యుగంగా పేర్కొన్నారు. 'కన్వర్జెన్స్ వార్‌ఫేర్'పై స్పందిస్తూ.. కన్వర్జెన్స్ వార్‌ఫేర్ అనే పదాన్ని ఉపయోగిస్తూ.. నేడు కైనటిక్, నాన్-కైనటిక్ (సాంప్రదాయ-డిజిటల్) యుద్ధాలు ఒకదానితో ఒకటి విలీనం అవుతున్నాయని అన్నారు. మొదటి, రెండవతరం యుద్ధాలు.. నేడు మూడో తరం సైబర్, ఏఐ ఆధారిత యుద్ధాలతో విలీనమయ్యాయన్నారు. 'హైబ్రిడ్ వారియర్' భావన భవిష్యత్తులో మనకు సరిహద్దులో పోరాడగల, ఎడారిలో వ్యూహాన్ని రూపొందించగల, నగరాల్లో తిరుగుబాటు నిరోధక కార్యకలాపాలను నిర్వహించగల, డ్రోన్‌లను అడ్డుకునేలా, సైబర్ దాడులకు ప్రతిస్పందించగల 'హైబ్రిడ్ వారియర్' అవసరమని సీడీఎస్ అన్నారు. ఇప్పుడు మనకు మూడు రకాల యోధులు అవసరమని జనరల్ చౌహాన్ తెలిపారు. టెక్ వారియర్స్, ఇన్ఫో వారియర్స్, స్కాలర్ వారియర్స్ అవసరమన్నారు. రాబోయే యుద్ధాల్లో ఈ మూడు రకాల పాత్రల్లో పని చేసే నైపుణం ఉండడం తప్పనిసరని.. ఇది ఆధునిక యుద్ధానికి కొత్త నిర్వచనంగా పేర్కొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో ఈ టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయండి

పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాలను తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, జారండ్ వైపుగా ఇది కదలే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. కోస్తాంధ్రలో ఆదివారం వరకు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురవచ్చని చెబుతున్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని, తీరం వెంబడి గంటకు 40-60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తీరాల్లో అలలు 2.9 నుంచి 3.6 మీటర్ల ఎత్తులో ఎగసిపడే అవకాశం ఉందని చెబుతున్నారు. సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు.

– అత్యవసర చర్యలపై అధికారులకు సూచనలు

వర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రమాద హాట్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయంతో గండ్లు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి మంత్రి స్వయంగా పరిస్థితిని సమీక్షించారు.




ప్రజలు అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ 112, 1070, 1800 425 0101 నంబర్లకు కాల్ చేయవచ్చని తెలిపారు.

# విజయవాడ మెట్రో రైలు పనుల్లో ముందడుగు

సీఆర్డీఏ నుంచి రూ.3,497 కోట్లు సమకూర్చనున్నారు. త్వరలో డీపీఆర్‌కు ఆమోదం : కీలకమైన సీఎంపీ (కాంప్రిహెన్సివ్ మొబిలిటీ ప్లాన్)ను మెట్రో రైల్ కార్పొరేషన్ తయారు చేయించింది. రద్దీ వేళలు, మిగిలిన సమయాల్లో ఏఏ కూడళ్లలో ట్రాఫిక్ పరిస్థితి ఆయా కూడళ్లలో వెళ్లే వాహనాల సంఖ్య వివరాలతో దీనిని రూపొందించి కేంద్రానికి పంపించారు. త్వరలో డీపీఆర్‌కు ఆమోదం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ 26 కిలోమీటర్ల మార్గమే కీలకం : రెండు కారిడార్లలో గన్నవరం సమీపంలో కేసరపల్లి వద్ద మెట్రో కోచ్ డిపో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అక్కడి నుంచి ఆరంభమై విజయవాడలో పీఎన్‌బీఎస్ వరకూ ఒక కారిడార్ వస్తుంది. ఈ 26 కిలోమీటర్ల మార్గమే కీలకం. గన్నవరం నుంచి గూడవల్లి, నిడమానూరు, ప్రసాదంపాడు, రామవరప్పాడు చౌరస్తా వరకు జాతీయ రహదారి మీదుగా వస్తుంది. అక్కడి నుంచి ఏలూరు రోడ్డులోకి మలుపు తిరిగి గుణదల, మాచవరండౌన్, బీసెంట్‌రోడ్డు, రైల్వేస్టేషన్ మీదుగా పీఎన్‌బీఎస్ వరకు వస్తుంది. పెనమలూరు వరకు వెళ్లే రెండో కారిడార్ కూడా పీఎన్‌బీఎస్ నుంచే ఆరంభం అవుతుంది. 12.5 కిలోమీటర్ల ఈ రూట్ బందరు రోడ్డు మీదుగా విజయవాడలో కీలకమైన ఆటోనగర్, బెంజిసర్కిల్, ఇందిరాగాంధీ మైదానం వంటి రద్దీ ప్రాంతాలను కలుపుతూ వెళ్తుంది. ఈ రెండు మార్గాల్లో మొత్తం 33 స్టేషన్లు ప్రతిపాదించారు. మెట్రో స్టేషన్లను



వీలైనంత మేర వివిధ రవాణా వ్యవస్థలైన ఆర్టీసీ, విమానాశ్రయం, రైల్వేతో అనుసంధానం చేయనున్నారు.

# రివిజన్ పిటిషన్ కొట్టివేత

ఉల్లంఘించి, అక్రమ రీతిలో అనుమతులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారని చెప్పడానికి పక్కా ఆధారాలు ఉన్నాయని, సాక్ష్యాధారాలు పరిశీలించాకే శ్రీలక్ష్మీ పిటిషన్‌పై సీబీఐ కోర్టు తీర్పు వెలువరించిందని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మీ రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసు నుంచి తనకు విముక్తి కలిగించాలని శ్రీలక్ష్మీ దాఖలు చేసిన పిటిషన్‌ను 2022 అక్టోబర్‌లో సీబీఐ కోర్టు కొట్టివేసింది. దీన్ని సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టులో ఆమె రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణకు అనుమతించిన హైకోర్టు.. శ్రీలక్ష్మీని కేసు నుంచి తప్పిస్తూ తీర్పును వెలువరించింది. అయితే దీనిపై సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సీబీఐ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని తెలిపింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ జరపాలంటూ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపించింది. ఈ క్రమంలో సీబీఐ వాదనలు విన్న న్యాయస్థానం.. శ్రీలక్ష్మీ రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసింది.

# కరువు రక్కసి కాటేస్తోంది

మన గళం, న్యూఢిల్లీ : ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ హోమంతో గాజాలో ఆకలి కేకలు మిన్నంటు తున్నాయి. అన్నార్తుల ఆర్తనాదాలతో నగరం ప్రతిధ్వనిస్తోంది. ఎక్కడ చూసినా కరువు విలయతాండవం చేస్తోంది. రెండు లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు ఆహార అభద్రతతో కొట్టుమిట్టాడుతున్నారని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో యునిసెఫ్ ఇటీవల విడుదల చేసిన పోస్ట్ తెలిపింది. వారంతా తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే గాజాలో పెద్ద ఎత్తున ఆకలి మరణాలు సంభవిస్తాయని వందకు పైగా ఎన్జీఓలు హెచ్చరించాయి. గాజాలో తొమ్మిది లక్షల మంది చిన్నారులు ఆకలితో అలమటిస్తున్నారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియజేసింది. వీరిలో 70,000 మంది ఇప్పటికే పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. గాజాలోని పేషెంట్స్ ఫ్రండ్స్ బెనెవొలెంట్ సొసైటీ ఆస్పత్రి వార్డులోకి వెళితే ఒళ్లు గగుర్పొడిచే దృశ్యాలు కన్పిస్తున్నాయి. డొక్కలు ఎండిపోయి, అస్థిపంజరాలుగా కన్పిస్తున్న పిల్లలతో ఆ ఆస్పత్రి కిటకిటలాడుతోంది. పడకలు



చాలకపోవడంతో ఒక్కో బెడ్‌పై ఇద్దరేసి పిల్లలను ఉంచుతున్నారు. ప్రస్తుతం గాజా నగరంలో చిన్న పిల్లలకు వైద్య సేవలు అందించే బృందాలు రెండు మాత్రమే ఉన్నాయి. ప్రతి రోజూ 200 మందికి పైగా పిల్లలు చికిత్స కోసం ఆస్పత్రిలో చేరుతున్నారు. గాజాకు అత్యవసర సహాయ సామగ్రి చేరకుండా ఇజ్రాయిల్ దళాలు అష్టదిగ్బంధం చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అధిపతి తెలిపారు. సహాయాన్ని అడ్డుకోవడం, ఆంక్షలు విధించడం వంటి చర్యల కారణంగా గాజాలో ఆకలి సంక్షోభం తీవ్రతరమవుతోందని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రాస్ అధ్నమ్ గేబ్రియేసస్ హెచ్చరించారు. ఆహార సరఫరాలను మార్చి నుంచే ఇజ్రాయిల్ అడ్డుకోవడంతో ప్రస్తుతం గాజాలో ఆహార నిల్వలు అడుగంటుతున్నాయి. మేలో ఆంక్షలను పాక్షికంగా తొలగించినప్పటికీ సరఫరాలూ అరకొరగానే ఉన్నాయి. ఆహారం కోసం వేచి ఉన్న ప్రజలపై ఇజ్రాయిల్ సైనికులు జరుపుతున్న కాల్పుల్లో మే నుంచి ఇప్పటి వరకూ వెయ్యి మందికిపైగా మరణించారని ఐక్యరాజ్యసమితి తెలిపింది.

## తాగునీటిని ట్యాంకర్లతో సరఫరా చేస్తాం

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ విశ్వనాథ్ తెలిపారు. ప్రజలు తాగునీటి ట్యాంకర్ల కోసం తమ స్థానిక సచివాలయంలోని అడ్మిన్ కార్యదర్శిని సంప్రదించాలన్నారు. కార్యదర్శి అందుబాటులో లేనిపక్షంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కంట్రోల్ రూమ్ 9490137006, 8790270528, 8074872865, 9014323001,9885864412 సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని




మనగళం, కర్నూలు సిటీ: భారత న్యాయవాదుల సంఘం(ఐఏఎల్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కర్నూల్ బార్ అసోసియేషన్ దగ్గర లాయర్లు నిరసన తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రంగనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బివిస్ రవికాంత్ ప్రసాద్, కోశాధికారి పి .దస్తగిరి, జిల్లా ఉపాధ్యక్షులు షఫీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ పి. రవి గువేరా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినాథ్ చౌదరి, ఐఎల్ఏ జిల్లా నాయకులు బి .చంద్రుడు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సుబ్బయ్య ,ఓంకార్ మాట్లాడారు. న్యాయవాదులకు వెల్ఫేర్ పండు ఆరు లక్షల నుంచి 10 లక్షలు పెంచాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ 4 లక్షల రూపాయల నుంచి పది లక్షల రూపాయల వరకు పెంచాలన్నారు. న్యాయవాదులకు రక్షణ బిల్లు ఏర్పాటు చేయాలని, హెల్త్ కార్డ్స్, జూనియర్ న్యాయవాదులకు స్టైఫెండ్ రూ.10 వేలకు పెంచాలని కోరారు. న్యాయవాదుల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు జి. శ్రీనివాసులు, సాయి వీరు, టిప్పు సుల్తాన్, ఈ .రాజేష్ ఆలీ బాషా, జగదీష్, పాపారావు, మహేష్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, నిత్యజీవన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్థాయి సంఘ అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన



మనగళం, కర్నూలు కార్పొరేషన్: కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థుల నామినేషన్లను శుక్రవారం అధికారులు పరిశీలించారు. నగరపాలక కార్యాలయంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అధ్యక్షతన అభ్యర్థుల సమక్షంలో పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిగింది. అన్ని పత్రాలు సక్రమంగా ఉండటంతో ఆమోదించినట్లు అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సీనియర్ అసిస్టెంట్ జీఎం శ్రీకాంత్, అభ్యర్థులు నారాయణ రెడ్డి, షేక్ అహ్మద్, కార్పొరేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ సరఫరాలో సమస్యలు తలెత్తకూడదు

మనగళం, కర్నూలు సిటీ: ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు తెలిపారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆక్సిజన్ సరఫరాపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆక్సిజన్ స్టోరేజ్ కెపాసిటీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబధిత అధికారులను ఆదేశించారు. డైట్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు నాణ్యమైన భోజనం అందించాలని డైట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. సమావేశంలో ఇన్ చార్జ్ సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటరమణ, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడీ మలేశ్వరమ్మ, డైట్ కాంట్రాక్టర్ మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గడియారం ఆసుపత్రిని తనిఖీ చేసిన సూపరింటెండెంట్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ :కర్నూల్ పాతబస్తీలోని గడియారం ఆసుపత్రిని శుక్రవారం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లుతనిఖీ చేశారు. గడియారం ఆసుపత్రికి సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. ఉద్యోగులు, సిబ్బంది, వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి డెవలప్మెంట్ కు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.కార్యక్రమంలో ఇన్ చార్జ్ సీఎస్ఆర్ఎంఓ డా.వెంకటరమణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కిరణ్ కుమార్, గడియారం ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా.అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆస్తులను కాపాడు కుందాం



మనగళం, కర్నూలు సిటీ: రాష్ట్రంలో విలువైన ఆర్టీసీ స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. అంజిబాబు, ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కోశాధికారి జె.దివాకర్, జిల్లా కార్యదర్శి వీఎస్ రాయుడు పిలుపునిచ్చారు. విజయవాడ గవర్నర్ పేట 2 డిపో, విజయవాడ పాత బస్టాండ్ స్థలాలను బహుళ జాతి సంస్థ షాపింగ్ మాల్ కు ఇచ్చే ప్రతిపాదనలను తక్షణం విరమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న నిరసన ప్రదర్శలు చేపట్టామన్నారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సీఐటీయూ కార్యాలయం కేకే భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో కూడా ప్రైవేటీకరణ ప్రక్రియను పూర్తి చేసి ఇప్పుడు ప్రయాణికుల అవసరాలను విస్మరించి ఎంతో విలువైన భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే చర్యలు తీసుకుంటుందని, ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. గవర్నర్ పేట 2 డిపో, విజయవాడ పాత బస్టాండ్ స్థలాలను గతంలో కిందట సుందరీకరణ పేరుతో నగర శివారు ప్రాంతాలకు తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను ఎస్ డబ్ల్యు ఎఫ్ ఇతర సంఘాలతో ఉమ్మడిగా కలిసి అడ్డుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ఆర్టీసీ రూట్ లలో విదేశీ కంపెనీల విద్యుత్ బస్సులను అనుమతించిన కారణంగా ఆర్టీసీ బస్సులు ఆక్యుపెన్సీరేషియో పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్నూలు కొత్త బస్టాండ్ ఆవరణలో 28వ తేదీన ఉదయం 11 గంటలకు జరిగే నిరసన ప్రదర్శనలో ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉచిత మెడికల్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలి



మనగళం, కర్నూలు సిటీ: కిమ్స్ హాస్పిటల్, సీఐటీయూ ముజఫర్ నగర్ కమిటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ వెల్ సీన్ జోన్, సీనియర్ సిటీజన్ అసోసియేషన్, టి.నరసింహయ్య గ్రంథాలయం, టీసీ లక్ష్మమ్మ కుట్టు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రజకు డాక్టర్లు ఉచితంగా గుండె, కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి లయన్స్ కబ్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ జయప్రకాష్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్, రిటైర్డ్ విశ్వభారతి ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ బాషా, సీపీఎం న్యూసిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కే సుధాకరప్ప, సిహెచ్ సాయి బాబా, ఆర్ నరసింహులు, సీఐటీయూ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి, గ్రంథాలయం అధ్యక్షులు కె.ప్రభాకర్, కేవీపీఎస్ నగర సహాయ కార్యదర్శి ఎంసీ ఆనంద్, యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయకులు, మాజీ డీవైఎఫ్ ఐ గౌరవాధ్యక్షులు వి.విజయ్ కుమార్, ప్రజానాట్య మండలి వార్డ్ కార్యదర్శి సురేష్, స్థానిక సీఐటీయూ నాయకులు వై.సుధాకర్, ఆరు జేమ్స్ హాజరయ్యారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన కిమ్స్ యాజమాన్యతోపాటు డాక్టర్లకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ, సీపీఎం నాయకులు వై సుధాకర్ సురేష్,టి. రామనాగిరెడ్డి, గ్రంథాలయ నిర్వహణకులు బషీర్ మియా,బాబు, రహిమాను రాజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పగిడిమాను రాజు కుటుంబానికి చేయూత

మనగళం, కర్నూలు సిటీ: ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న ఎదురుపాడు గ్రామానికి చెందిన పగిడిమాను రాజు కుటుంబానికి సమతా సైనిక్ దళ్ బృందం చేయూతనిచ్చింది. దాతల నుంచి సేకరించిన రూ. 20,300 రాజుకు అందజేశారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నంద్యాల ఉపాధ్యక్షుడు సగినాల సురేష్, కొత్తపల్లి మండలం సమతా సైనిక దళ్ అధ్యక్షుడు నేరేడు పుల్లయ్య, అడ్వకేట్ వాడాల రవికుమార్ సమతా సైనిక్ దళ్ లీగల్ అడ్వైజర్ పాల్గొన్నారు.



## ప్రవేశ పరీక్ష పరిశీలన



మనగళం, కర్నూలు సిటీ : ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎం జె పీ ఏ పీబీసీ డబ్ల్యు ఆర్ పాఠశాలల యందు 6, 7, 8, 9 వ తరగతి లో బ్యాక్లాగ్ సీట్లకై శుక్రవారం స్థానిక సెయింట్ క్లారెట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. మధ్యాహ్నము 2.30 నుండి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరగ్గా 192 మంది విద్యార్థులు హాజరయ్యారు. డీఈవో శామ్యూల్ పాల్, జీసీడీఓ స్నేహలతతో కలిసి జాయింట్ కలెక్టర్ నవ్య పరిశీలించారు.

## శాంతి భద్రతలే ప్రథమ లక్ష్యం

- మహిళలు ,పిల్లల భద్రతకు పటిష్ట చర్యలు
- సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




మనగళం, కర్నూలు క్రైం: శాంతి భద్రతలే ప్రథమ లక్ష్యమని, ఆ దిశగా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. అదేవిధంగా మహిళలు, పిల్లల భద్రకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. సైబర్ నేరాల బారిని పడకుండా ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కర్నూలు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మహిళా సంక్షేమం, భద్రత, మహిళా సాధికారత అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శక్తి యాప్, శక్తి వాట్సప్ సేవలు, శక్తి టీం పై విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇంటర్నెట్, మొబైల్ డేటా వచ్చాక మహిళలు, యువతి,పిల్లలను అక్రమార్కులు టార్గెట్ చేస్తున్నారని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. శక్తి వాట్సాప్ 7993485111 , దయల్ 100, దయల్ 112 , కర్నూలు శక్తి వాట్సాప్ 7777877700, చైల్డ్ మ్యారెజెస్ 1098, సైబర్ క్రైమ్ 1930 ఫిర్యాదు చేయొచ్చని, మహిళలు, చిన్నారుల భద్రత కోసం తమ ఫోన్ లలో సేవ్ చేసుకోవాలన్నారు. ఎవరైనా ఈవ్ టీజింగ్ పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని, భయపడాల్సిన అవసరం లేదని, అండగా పోలీసులు ఉంటారని భరోసా ఇచ్చారు. కర్నూలు డిఎస్పీ గారు మాట్లాడుతూ... చదువుకున్న విద్యార్థినులు, మహిళలు ట్రాప్ అవుతున్నారన్నారు. అప్రత్తంగా ఉంటూ సమాజానికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల డీన్. డా. దేవకి దేవి, కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, మహిళా పీయస్ డీఎస్పీ శ్రీనివాసాచారి, సిఐలు అబ్దుల్ గౌస్, శ్రీధర్ , విజయలక్ష్మీ ,ఎస్సైలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల సమస్యల పరిష్కరించాలి

- 28 న రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళనలు

మనగళం, కర్నూలు సిటీ : కౌలు రైతుల సమస్యల వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జులై 28న రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళన జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కౌలు రైతుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని, సక్రమంగా పంట రుణాలు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28 వ తేదీన అన్ని గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల దగ్గర ధర్నాలు చేసి వినతి పత్రాలు సమర్పిస్తామన్నారు.

## నేడు ఏపి స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కోడుమూరులో జాబ్ మేళా



మన గళం కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కోడుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నేడు జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి %ా% ఆనంద్ రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం. షేక్షావలి శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో ఎల్ అండ్ టి కన్స్ట్రక్షన్, హెటిరో ల్యాబ్స్, గ్లోచమ్, జి ఆర్ ఇంటర్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్ ఎం ఎస్ కార్పోరేట్ సర్వీసెస్, ఎం ఎన్ సి ( మొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్), ఎస్బిఐ కార్డ్స్, క్రెడిట్ ఆసిస్ గ్రామీణ్ లిమిటెడ్, సన్ కిసాన్ అగ్రి అండ్ కో, పుష్కల్ ఆగ్రో టెక్ లిమిటెడ్ మొత్తం10 కంపెనీలు ప్రతినిధులు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతలు పదవ తరగతి ఇంటర్, ఐ.టి.ఐ, ఏదైనా డిగ్రీ, పి.జి, చదివి 18 - 35 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు అర్హులని, ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 12 నుండి 21 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్ లతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 8374376305 ఈ నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

# పైప్‌లైన్ మరమత్తు పనులు పూర్తి


- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- యథావిధిగా అదే వేళల్లో తాగునీటి సరఫరా
- ఆలస్యమయ్యే ప్రాంతాలకు ట్యాంకర్లతో సరఫరా
- పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూం ఏర్పాటు
- ప్రజల సంయమనానికి, సహకారానికి ధన్యవాదాలు

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరానికి తాగునీరు అందించే వ్యవస్థలో ప్రధాన పైప్‌లైన్‌కు ఏర్పడిన లీకేజీలకు మరమ్మత్తు పనులను శుక్రవారం మధ్యాహ్నం విజయవంతం పూర్తి చేసినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వపాథ్ తెలిపారు. మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి అశోక్ నగర్ పంప్‌హౌస్‌కు ముడినీరు అందించే 1200 ఎంఎం ప్రధాన పైప్‌లైన్, లీకేజీల కారణంగా గత మూడు రోజులుగా నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన గ్రావిటీ పైప్‌లైన్ కోసం సుమారు 60 మంది జాతీయ రహదారిపై దాదాపు 130 అడుగుల వెడల్పులో, 20 అడుగుల లోతు తవ్వడం జరిగిందని తెలిపారు. గత మంగళవారం ప్రారంభమైన పనులు, లీకేజీలను గుర్తించేందుకు నగరపాలక సిబ్బంది, హైదరాబాద్‌కు చెందిన అనుభవజ్ఞులైన నిపుణులు రాత్రింబవళ్లు నిర్విరామంగా శ్రమించారని కొనియాడారు. రెండు రోజుల్లో పనులు పూర్తి అవుతాయని తొలుత భావించగా, అనుహ్యంగా 5 లీకేజీలు బయట పడటం కారణంగా ఆలస్యమైందని, శుక్రవారం మధ్యాహ్నానికి పనులు పూర్తి చేశామన్నారు. శుక్రవారం సాయంత్రం నుండి యథావిధిగా మునుపటి వేళల్లోనే ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తున్నామని, సరఫరా ఆలస్యమయ్యే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామని కమిషనర్ తెలిపారు. దీని కోసం నగరపాలక కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేశామన్నారు. గత మూడు రోజులుగా సంయనం పాటించి, నగరపాలక సంస్థకు సహకరించిన ప్రతి పౌరుడుకి, ప్రజాప్రతినిధులకు, జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టిన జాతీయ రహదారుల అధికారులకు కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.



అదేవిధంగా రాత్రింబవళ్లు శ్రమించి పనులను విజయవంతంగా చేయడానికి కృషి చేసిన ఇంజనీరింగ్ విభాగ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ అభినందనలు తెలిపారు. అదేవిధంగా సంతోష్ నగర్ వద్ద పూర్తైన మరమ్మత్తు పనులను శుక్రవారం మేయర్ బి.వై. రామయ్య పరిశీలించారు. నగరపాలక కంట్రోల్ రూమ్ ను అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు పరిశీలించారు.

# పేదరిక నిర్మూలనకు సంపన్నులు ముందుకు రావాలి




మనగళం, నంద్యాల: జిల్లాలో పేదరిక నిర్మూలనకు సంపన్నులు కలిసి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి సచివాలయం నుంచి పీ4పై జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పేదరిక నిర్మూలనకు సంపన్నులందరూ ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లాలో చాలామంది సంపన్నులు ఉన్నారని, వారందరూ ముందుకు వచ్చి జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో కార్పొరేట్ సంస్థలు కూడా కలిసి వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు. అధికారులు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్నారైలు, గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఆగస్ట్ 15 నాటికి జిల్లాలో బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని, సీఎంను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని సంపన్నులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



# అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలను చంద్రబాబు సెట్ చేస్తున్నారు

మనగళం, కర్నూలు సిటీ : అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలను సీఎం చంద్రబాబు నాయుడు సెట్ చేస్తున్నారని, ఆర్థిక వ్యవస్థని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు.

సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కర్నూలు నగరం లోని 26వ వార్డు, లక్ష్మి నగర్ ప్రాంతంలో కర్నూలు నగర పార్టీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, రాష్ట్ర సివిల్ కార్పోరేషన్ డైరెక్టర్ కొంకటి లక్ష్మి నారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారని, పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక విధానం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేత తో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా అమలు చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇచ్చే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారని సోమిశెట్టి వివరించారు. నిరుద్యోగ యువతకి 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యంగా సీఎంతోపాటు మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక మహిళలు డ్రైనేజీ సమస్యపై ఫిర్యాదు చేయగా మున్సిపల్ సిబ్బందితో మాట్లాడి పరిష్కార మార్గం చూపుతామని సోమిశెట్టి హామీ ఇచ్చారు.



# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (24.07.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చోని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.




# శ్రావణమాసం పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీశైలం

మనగళం శ్రీశైలం : శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో వెలసిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తు లు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు మల్లన్న దర్శనానికి భారీగా తరలివచ్చారు. వేకువజాము నుంచి పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మల్లికార్జునస్వామివారి దర్శనానికి క్యూలైన్ వద్దకు చేరుకున్నారు. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. మూడు విడతలుగా పలువురు భక్తులు టికెట్లు పొంది స్వామివారి స్పర్శదర్శనం నిర్వహించు కున్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తుల రద్దీతో క్షేత్ర పురవీధులన్నీ కిటకిటలాడాయి.



# తాండ్రపాడు గ్రామంలో "సుపరిపాలనలో - తొలి అడుగు" కార్యక్రమం





మన గళం కర్నూలు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం . తాండ్రపాడు గ్రామంలో "సుపరిపాలనలో - తొలి అడుగు" కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందిస్తూ, గ్రామస్తుల సమస్యలను నేరుగా స్వీకరించారు ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళల వంటింటి కష్టాలు తగ్గాయి. తల్లికి వందనం పథకం, పెరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల ముఖాల్లో ఆనందం నింపాయి. గత పాలనలో లేని పారదర్శకత, నేడు ప్రజల ఇంటి వరకూ అందుతోంది.అని అలాగే మంచి పాలన అంటే ఇదే. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితంగా పనిచేస్తూ, గడపగడపకు వెళ్లి నమ్మకాన్ని మరింత బలంగా మారుస్తున్నాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రజలు గ్రామంలో ఉన్న నీటి సమస్య మరియు కాలువలు మరియు రోడ్డు సమస్యలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొచ్చారు ఎమ్మెల్యే గారు స్వతహాగా పరిశీలించి గత ఐదు ఏళ్ల పాలన వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలకు ఈ సందర్భంగా వారు వివరించారు మన ప్రభుత్వంలో ఈ సమస్యలన్నీ కచ్చితంగా తీరుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అధికారులు, కర్నూలు మండలం టిడిపి పార్టీ నాయకులు, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

శనివారం
26 - 07 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

చేనేతకు ప్రగడ కోటయ్య చేయూత

భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. ఆలాంటి చేనేత రంగానికి, కార్మికులపై జరిగిన నిర్లక్ష్యం, నిరాదరణ గురించి అనునిత్యం తపించిన చేనేత నాయకుడు ప్రగడ కోటయ్య. చేనేత కార్మికులను సంఘటితం చేసి, అహరహం ఎన్నో పోరాట రూపాలలో ప్రత్యక్షంగా పాల్గొని, వారి ఆత్మ బంధువు గా వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన నేత ఆయన. ప్రగడ కోటయ్య గుంటూరు జిల్లా, నిడుబ్రోలులో చేనేత వృత్తిగా గల ప్రగడ వీరభద్రుడు, కోటమ్మ దంపతులకు 1915, జూలై 26న జన్మించాడు. 1931లో ఎస్ఎస్ఎల్సి స్కూలు ఫైనల్ ప్యాసయ్యాడు. కొంతకాలం బాపట్ల తాలూకా బోర్డులో ఉపాధ్యా యుడుగా చేసాడు. ఆక్స్ ఫర్డు విశ్వ విద్యాలయంలో భారతీయ చేనేత పరిశ్రమ పై పరిశోధన జరిపిన ఆచార్య ఎన్ జి రంగా సలహా మేరకు మద్రాసు లోని టెక్స్టైల్స్ ఇన్స్టిట్యూట్ చదివి అక్కడ సూపర్వైజర్ పని చేసాడు. 1935లో ఏర్పడిన మద్రాసు రాష్ట్ర చేనేత పారిశ్రా మికుల సహకార సంఘంలో ప్రొడక్షన్ ఇన్చార్జిగా ఉద్యోగంలో చేరి సర్కారు జిల్లాల్లో ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు విశేషంగా కృషి చేశాడు. 1952 నుంచి 1962 వరకు రెండు పర్యాయాలు, తర్వాత 1957 నుంచి 1972 వరకు ఎమ్మెల్యేగా, 1974 నుంచి 1980 వరకు ఎమ్మెల్సీగా ఉన్నాడు. అనంతరం 1990 నుంచి 1995లో మరణించేంత వరకు రాజ్యసభ సభ్యునిగా ఉన్నాడు. 1974 నుంచి 1978 వరకు పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పని చేసాడు. 1945లో ఏర్పడిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్య తలు నిర్వహించాడు. 70వ జన్మదినం సందర్భంగా చీరాలలో జరిగిన సభలో ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి, ఇతడికి 'ప్రజాబంధు' బిరుదునిచ్చి సత్కరించారు. కోటయ్య మరణాంతరం రాష్ట్ర ప్రభుత్వం వెంకటగిరిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు ప్రగడ కోటయ్య పేరు పెట్టింది. మెడికల్ సెలక్షన్ కమిటీ సభ్యుని గా, ప్రదేశ్ కాంగ్రేశ్ కమిటీ జనరల్ సెక్రటరీగా ఆంధ్ర విశ్వ విద్యాలయం సెనేట్ సభ్యునిగా పదవీ బాధ్యతలు సమర్ధ వంతంగా ప్రగడ కోటయ్య నిర్వహించారు. 1937 జూన్లో నిడుబ్రోలులో గుంటూరు జిల్లాలో ఎన్.జి.రంగా, తాడిపర్తి శ్రీకంఠం, దామెర్ల రమాకాంతరావు, రామనాథం రామదాసు, పెండెం వెంకట్రాములు మొదలైన ప్రముఖ నాయకులు పాల్గొన్న చేనేత మహా సభను వెనుక వుండి నడిపించింది ప్రగడ కోటయ్యే. అప్పటి మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి సి. రాజగోపాలా చారి ముఖ్య అతిథిగా గుంటూరులో చెన్న రాష్ట్ర చేనేత మహాసభ వెనక కృషి ఆయనదే. 1941లో బ్రిటిష్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేనేత రంగం స్థితిగతులను అధ్యయనం చేసేందుకు నియమిత థామస్ కమిటీని కోటయ్య గుంటూరు జిల్లాకు ఆహ్వానించి వంద పేజీల మెమొరాండాన్ని అందజేశాడు. చేనేత పారిశ్రామికులకు చాలినంత నూలు సరఫరా చేయాలని, నూలు ధరలు అదుపులో పెట్టాలని, నూలు ఎగుమతులు ఆపాలని నినదిస్తూ ఆందోళనలు చేపట్టాడు. 1950 వరకు పరిస్థితులలో మార్పు రాలేదు. దాంతో చేనేత కాంగ్రెస్ సమర శంఖం పూరించింది. అన్ని జిల్లాల్లో ఆకలి యాత్రలు, సత్యాగ్రహాలు పెద్దఎత్తున చేపట్టాడు. అయినా ఫలితం రాలేదు. దాంతో మద్రాసు నగరంలో 1950 ఏప్రిల్ 16 నుంచి జూన్ 30 వరకు 75 రోజుల పాటు కోటయ్య సత్యాగ్రహం నడిపాడు. దాదాపు పదివేల మంది చేనేత కార్మికులు ఈ సత్యాగ్రహంలో పాల్గొన్నాడు. 75 రోజుల అనంతరం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి హరేకృష్ణ మెహతాబ్ మద్రాసు వచ్చి చేనేత కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరిపాడు. మంత్రి ఇచ్చిన హామీలతో సత్యాగ్రహాన్ని విరమించాడు. 1952 మద్రాసు శాసనసభ ఎన్నికల్లో ప్రకాశం పంతులు, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ అభ్యర్థిగా చీరాల నియోజకవర్గం నుంచి పోటీచేసి ఎన్నికయ్యాడు. శాసన సభలో కోటయ్య వాక్పటిమను చూసిన ఆనాటి ముఖ్యమంత్రి రాజాజీ, కాంగ్రెసు పార్టీలో చేరితే మంత్రి పదవి అప్పగిస్తానని చెప్పినా, కోటయ్య నైతిక విలువలకే ప్రాముఖ్యతనిచ్చి ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించిన నిస్వార్థ నేత. 1953 తర్వాత చేనేత వర్గాల ప్రయోజనాల కోసం రేపల్లెలో సత్యాగ్రహం చేపట్టాడు. ఫలితంగా జైలు శిక్ష అనుభవించాడు. కనుంగో కమిటీ సిఫార్సులకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమించాడు. చేనేత కార్మికులకు ప్రయోజనం కలిగిం చేందుకు సహకార సంఘాలు ఒక మార్గంగా నమ్మాడు. చేనేత రంగంతో పాటు రైతులు, జిన్నింగ్, స్పిన్నింగ్, కాంపోజిట్ మిల్లులపై ఆమూలాగ్రం అధ్యయనం చేశాడు. ఆయన హయాం లోనే ఆంధ్ర ప్రాంతంలో ఆనాడు 200 పైగా నూతన చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసారు. అసంఘటితంగా ఉన్న చేనేత రంగం అభివృద్ధికి వారు నేసి బట్టలకు సరైన గిట్టుబాటు ధర లభించడానికి కోటయ్య కృషి చేసాడు. చీరాల వద్ద 17 వేల ఎకరాలకు పైగా బంజరు భూములను పేదలకు పంపిణీ చేసే విషయంలో చీరార సముద్ర తీర ప్రాంతంలో సేద్యపు నీటి సౌకర్యం కల్పించడంలో చీరాల, నెల్లూరు, రాజమండ్రి పట్టణాలలో సహకార నూలు మిల్లులు ఏర్పాటు చేయడంలో కోటయ్య కృషి మరవ లేనిది. భారత ప్రభుత్వ చేనేత రంగ ప్రతినిధిగా స్రీలంక, బ్రిటన్, చైనా, హాంకాంగ్ తదితర దేశాలు సందర్శించాడు. కోటయ్య 1995 నవంబర్ 26న మరణించాడు.

## డోన్ మండలం లో తేలికపాటి వర్షాలు





మన గళండోన్ మండల పరిధిలోని అల్పపీడన ఆవర్తన కారణంగా గత మూడు రోజుల నుంచి తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. మండలంలోని గుమ్మకొండ, వెంకటాపురం, యాపదిన్నె, ఎద్దిపెంట కొచ్చేరువు తదితర గ్రామాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటివరకు భారీ వర్షపాతం నమోదు కాలేదు. ఎక్కడ కూడా చెరువులకు, వంకలకు, కుంటలకు వర్షపు నీరు రాలేదు. ఖరీఫ్ లో పంటలు సాగు చేసేందుకు అవసరమైన వర్షాలు కురవడంతో కొంతమేర రైతులకు కూలీలకు ఉపశమనం లభించింది. కంది, వేరుశనగ పంటలకు వర్షం కురవడంతో కొంత ఊరటం ఇచ్చింది అని రైతులు తెలిపారు. వేరుశనగ, కంది పంటలలో కూలీలు కలుపులు తీయు పనులలో నిమగ్నమైపోయారు. భారీ వర్షం కురిస్తే తప్ప బోర్లలో బావులలో భూగర్భ జలాలు పెరగవని రైతులు అంటున్నారు.

## సమయపాలన పాటించాలి

మనగళం, ఆత్మకూరు : డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని నంద్యాల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ ఆదేశించారు. ఆత్మకూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిశుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఓపీ విభాగాన్నితనిఖీ చేసిన ఆయన రోగులతో మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. శివపురం గూడెం గ్రామంలో జరిగే సంచార చికిత్స కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. మందులు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఫ్రై డే %-% డ్రై డే కార్యకమాన్ని పర్యవేక్షించారు. ప్రజలకు ఆరోగ్య సూత్రాలు తెలిపి చైతన్య పరచాలని ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందికి సూచించారు.




## విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

(మనగళం, న్యూస్ నెట్ వర్క్) : విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని పీడీఎస్ యూ జాతీయ కన్వీనర్ రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండీ రఫీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ విమర్శించారు. శుక్రవారం విజయవాడ నగరంలో ధర్నా చౌక్ ఎదుట కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ పీడీఎస్ యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ ఉన్న రూ. 6400 కోట్ల ఫీజు రీయింబర్సుమెంట్స్ స్కాలర్షిప్లు నేటి వరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్ర చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అద్ద భవనాల్లో ఆకలి కేకలతో ఆలమటిస్తున్నారని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మెటిక్, మెస్ చార్జీలు పెంచాలని, శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రగా ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. ప్రధానంగా నిరుద్యోగ భృతి రూ. 3 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 50 వేల అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. జీవో 77 వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కేజీ నుంచి పీజీ వరకు విద్యకు దూరము అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను, సహాయ కార్యదర్శి సిద్దు , రాష్ట్ర నాయకులు సోమశేఖర్, షాహీద్, నవీన్, వినోద్, కిరణ్, వంశీ, వివిధ జిల్లాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## భూమి హక్కుల పరిరక్షణకు బాధ్యతగా కృషి చేయాలి

– జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్



మనగళం, నంద్యాల : ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా భూమి హక్కుల పరిరక్షణతో పాటు, ప్రజలకు న్యాయమైన విలువలు నిర్ధారించేందుకు కట్టుబడి బాధ్యతగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల మండలం గుంతనాల గ్రామంలోని సర్వే నెంబర్లు 14,17లోని భూముల మార్కెట్ విలువలలో వ్యత్యాసాలను సరి చేయాలన్న దృక్కోణంతో చిన్నపక్కిరమ్మతో పాటు మరికొందరు వినతి అందజేసిన నేపథ్యంలో ఆ భూమిని జేసీ శుక్రవారం పరిశీలించారు. తహసీల్దార్ తో క్షేత్రస్థాయిలో పరిశీలించిన జేసీ వివరాలపై ఆరా తీశారు. మార్కెట్ విలువల సవరణకు అవసరమైన చర్యలు చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జేసీ ఆదేశాంచారు.

## కెనరా బ్యాంక్ లాభం రూ.4,752 కోట్లు




మనగళం, న్యూఢిల్లీ, : ప్రభుత్వరంగ సంస్థ కెనరా బ్యాంక్ ఆశాజనక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జూన్తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను బ్యాంక్ రూ.4,752 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ. 3,905 కోట్ల లాభంతో పోలిస్తే 22 శాతం వృద్ధిని కనబరిచినట్టు బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి. సమీక్షకాలంలో బ్యాంక్ రూ.38,063 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. దీంట్లో వడ్డీల మీద వచ్చే ఆదాయం రూ.28,701 కోట్ల నుంచి రూ.31 వేల కోట్లకు చేరుకోవడం వల్లనే లాభాల్లో భారీ వృద్ధి నమోదైందని పేర్కొంది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ ఏడాది ప్రాతిపదికన 4.14 శాతం నుంచి 2.69 శాతానికి తగ్గగా, నికర ఎన్పీఏ కూడా 1.24 శాతం నుంచి 0.63 శాతానికి దిగొచ్చింది. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.1,845 కోట్ల స్థాయిలో నిధులను వెచ్చించింది.

## చింతమాను పల్లె ఎత్తిపోతల పథకం ప్రారంభించిన కేడీసీసీ బ్యాంకు చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



మన గళం సి బెళగల్: కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ మండలం సంఘాల గ్రామంలో కేడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొని మొదటగా జల హారతి కార్యక్రమం చేసిన అనంతరం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కొన్ని వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని దీంతో వివిధ గ్రామాల రైతులు ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి మేలు చేయలేదని డి విష్ణువర్ధన్ రెడ్డి రైతులకు వివరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ చింతమాను పల్లె ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు ఎంతో ప్రయాణం జరుగుతుందని అలాగే గత ప్రభుత్వం కన్నా ఈ ప్రభుత్వము రైతులకు ఉపయోగపడే పథకాలు చేపట్టిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిడిపి నాయకులు, మండలాల టిడిపి నాయకులు,కార్యకర్తలు,అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సున్నిపెంట లో నీటి వసతికి స్థానిక ఎమ్మెల్యే భూమి పూజ - గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి

మనగలం : శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో ప్రతి ఇంటికి నీటి కొళాయి ఇచ్చి తాగునీటి సమస్య నుంచి ప్రజలను కాపాడుతామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు శుక్రవారం సున్నిపెంట గ్రామంలోని అక్కమ్మ సెంటర్ వద్ద ఇంటింటికి తాగునీటి కొళాయి పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామీణ త్రాగునీటి సరఫరా మరియు పారిశుద్య శాఖ ఆద్వర్యంలో రూ.5 కోట్ల14 లక్షల రూపాయల వ్యయంతో సున్నిపెంట గ్రామమునకు నీటి వసతి మరియు 100% ఇండ్లకు మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేయనున్నారు. సున్నిపెంట గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఈ నేపథ్యంలో తాగునీటికి ఇబ్బందులు



లేకుండా ఉండేందుకుగాను ప్రభుత్వంతో చర్చలు జరిపి నిధులు మంజూరయ్యాలా ఎమ్మెల్యే గారు కృషి చేశారు ఈ పనుల ద్వారా సుండి పెంట ప్రజలకు తాగునీటి దాహార్తి తీర్చడంతో పాటు ఇంటింటికి



కొలాయి ద్వారా ప్రతిరోజు నీటిని సరఫరా చేయనున్నారు.

## పరోక్షసేవలో భాగంగా బయలు వీరభద్రస్వామివారి విశేషపూజ



మనగళం శ్రీశైలం : ఈ రోజు (24.07.2025) అమావాస్యను పురస్కరించుకుని లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను నిర్వహిస్తున్నది. ఈ సాయంకాలం పూజాదికాలు నిర్వహించబడుతాయి. ప్రతీ మంగళవారం, అమావాస్యరోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది. కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం కల్పించబడింది. ఈ రోజు పరోక్షసేవ ద్వారా 27 మంది భక్తులు ఈ విశేషపూజలను జరిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా కర్ణాటక, హర్యానా తదితర ప్రదేశాల నుండి కూడా భక్తులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు. కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది. ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, సర్వకార్యానుకూలత లభిస్తుందని, అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు. కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది.

# జులై 25 నుంచి శ్రావణమాసోత్సవాలు ప్రారంభం

మనగళం శ్రీశైలం : రేపటి నుంచి 25.07.2025) శ్రావణమాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ శ్రావణమాసోత్సవ నిర్వహణకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి. భక్తులకు వసతి, మంచినీటిసరఫరా, సౌకర్యవంతమైన దర్శనం, సాధారణ రోజులలో శ్రీస్వామిఅమ్మవార్ల ఆర్జితసేవలు, అన్నప్రసాదాల వితరణ, పారిశుద్ధ్యం, వాహనాల పార్కింగు మొదలైన వాటికి సంబంధించి పలు ఏర్పాట్లు చేయబడ్డాయి.

రద్దీరోజులలో ఆర్జిత అభిషేకాలు నిలుపుదల :

భక్తుల రద్దీ కారణంగా శ్రావణశనివారాలు, శ్రావణ ఆదివారాలు, శ్రావణసోమవారాలు, వరలక్ష్మీవ్రతం, శ్రావణపౌర్ణమి మొదలైన రోజులలో ( మొత్తం 16 రోజులపాటు) గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయి.

నిర్దిష్టవేళలో స్పర్శదర్శనాలు

శ్రావణమాసం రద్దీ రోజులలో రోజుకు మూడు పర్యాయాలు స్పర్శదర్శనం కల్పించబడుతుంది. ఈ స్పర్శదర్శన టికెట్లను ప్రస్తుతం అమలులో ఉన్నట్లుగానే దేవస్థానం వెబ్ సైట్ ద్వారా ఆయా టికెట్లను ముందస్తుగా పొందవచ్చు.

అదేవిధంగా ఆగస్టు 15 నుంచి 18 వరకు స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడుతుంది. ఈ రోజులలో పూర్తిగా అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. సర్వదర్శనం భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు నిర్దిష్టవేళలో మాత్రమే ఈ స్పర్శదర్శనం కల్పించడుతోంది. మిగతా సాధారణ రోజులలో గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక అభిషేకాలు, కుంకుమార్చనలు యథావిధిగా కొనసాగుతాయి. భక్తులు వివిధ ఆర్జితసేవాటికెట్లను ఆన్లైన్ ద్వారానే పొందవలసివుంటుంది.

ఆలయ వేళలు ప్రస్తుతం అమలులో ఉన్న విధంగానే ప్రతీరోజు వేకువజామున గం. 3.00లకే ఆలయద్వారాలు తెరచి మంగళ వాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాతఃకాలపూజలు జరిపించబడుతాయి. ఉభయదేవాలయాలలో గం.4.30 నుంచి మహామంగళహారతులు ప్రారంభించబడుతాయి. మహామంగళహారతుల ప్రారంభం నుంచే అనగా గం.4.30లకే భక్తులను దర్శనాలకు అనుమతించడం జరగుతుంది. సాయంత్రం గం. 4,00ల వరకు సర్వదర్శనం కొనసాగించబడుతుంది. తిరిగి సాయంకాలం గం.4.00 నుంచి ఆలయశుద్ధి కార్యక్రమం నిర్వహించి మంగళ వాయిద్యాలు, ప్రదోషకాలపూజలు, సుసాంధ్యం తరువాత గం.5.30ల నుంచి మహామంగళహారతులు ప్రారంభించబడుతాయి. మహామంగళహారతుల ప్రారంభం నుంచే అనగా సాయంకాలం గం.5.30ల నుంచే రాత్రి గం. 11.00ల వరకు దర్శనాలు కొనసాగుతాయి.



ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతములు

శ్రావణమాసంలో భక్తుల సౌకర్యార్థమై రెండు పర్యాయములు ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతములు జరిపించబడుతాయి. ఈ ఉచిత వరలక్ష్మీ వ్రతంలో ఒక్కొక్క పర్యాయంలో 1600 మందికి అవకాశం కల్పించబడుతుంది. రెండవ పర్యాయం జరిగే ఉచిత వరలక్ష్మీవ్రతంలో ప్రత్యేకంగా 750 మంది చెంచు ముత్తైదవులకు అవకాశం కల్పించబడుతుంది. సామూహిక వరలక్ష్మీ వ్రతం జరిపించుకునే భక్తులందరికీ ప్రసాదాలతో పాటు చీర మరియు రవిక వస్త్రం, గాజులు, పసుపుకుంకుమలు, కైలాసకంకణాల%ె

సిబ్బందికి ప్రత్యేక విధులు :

భక్తులకు సేవలు అందించేందుకుగాను, శ్రావణమాసంలో రద్దీరోజులందు కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. శ్రావణ రద్దీరోజులలో దాదాపు కార్యాలయ సిబ్బంది అందరు ప్రత్యేక విధులను నిర్వహిస్తారు.

అన్నప్రసాద వితరణ :భక్తులకు అన్నప్రసాదవితరణ భవనములో ఉదయం గం.10.30ల నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతోంది. అలాగే అన్నప్రసాదవితరణ భవనములో రాత్రి గం. 7.00ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడింది.

## విద్యుత్ అంతరాయం...

మన గళండోన్ శనివారం మరియు ఆదివారం జులై 26,27 తేదీలలో డోన్ మండలం డోన్ టౌన్ సబ్ స్టేషన్ పరిధి వెంకటాపురం ఫీడర్ కింద రూరల్ డెవలప్మెంట్ (%=ఞా%)ఆధ్వర్యంలో 11 కె.వి లైన్ పనులు జరుగుతున్నందున అబ్బిరెడ్డిపల్లి, వెంకటాపురం గుమ్మకొండ, బొంతిరాళ్ల గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కరెంటు అంతరాయం ఉంటుందని అలాగే రైతులకు ఇచ్చే త్రీఫేస్ కరెంట్ తెల్లవారుజామున ( రాత్రి)3 గంటల నుంచి 10 గంటల వరకు మరియు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఇవ్వడం జరుగుతుందని విద్యుత్ డిప్యూటీ ఇంజనీర్ నాగేంద్ర మరియు రూరల్ ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి యూఏఈ పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు

మన గళం : తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగా చిన్నదైనా ఆశయాలు, ఆచరణలో చాలా పెద్దదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయని, జీడీపీఎస్ జాతీయ సగటుకన్నా అధికంగా ఉందని, దేశ జీడీపీలో 5శాతం వాటా తెలంగాణదేనని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు యూఏఈ సంయుక్తంగా గురువారం హైదరాబాద్‌లో 'ఇన్వెస్టోపియా గ్లోబల్' పేరుతో నిర్వహించిన అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధనం, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్, ట్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్, తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, స్మార్ట్ మొబిలిటీ, పర్యాటకం, వెల్‌నెస్, మెడికల్ తదితర రంగాల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయని మంత్రి చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆయన యూఏఈ ప్రతినిధులను ఆహ్వానించారు. 2024–25లో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయన్నారు.



## కచ్చితంగా తినాల్సిన కూరగాయ ఇది

మన గళం : వర్షాకాలం ప్రారంభం కాగానే మార్కెట్లలో, రోడ్ల పక్కన బోడకాకరకాయలు విరివిగా కనిపిస్తాయి. కొందరు వీటి ధర ఎక్కువని కొనడానికి వెనకాడుతుంటారు. కానీ, ఈ కూరగాయలో ఉండే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే మాత్రం అస్సలు వదులుకోరు. ముఖ్యంగా యువత వీటిని తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. బోడకాకరకాయలో చికెన్, మటన్ కంటే ఎక్కువ పోషకాలు ఉంటాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.వర్షాకాలంలో విరివిగా లభించే బోడకాకరకాయ కేవలం రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా కొత్తగా పెళ్లయిన జంటలకు ఇది ఒక వరమని నిపుణులు చెబుతున్నారు. విటమిన్లు, మినరల్స్ సమృద్ధి: బోడకాకరకాయలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉండటం వల్ల జీవక్రియలు సమర్థవంతంగా పనిచేస్తాయి. ఇది రక్త ప్రసరణలో అడ్డంకులను తొలగిస్తుంది. జుట్టు రాలడం, చర్మంపై ముడతలు వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. మానసిక ప్రశాంతత: కొత్తగా పెళ్లయిన జంటలకు బోడకాకరకాయ ఒక వరం లాంటిది. ఇందులో ఒత్తిడిని, టెన్షన్‌ను దూరం చేసే కారకాలున్నాయి. ఇది ఆందోళనను నిరోధించి, మానసిక ప్రశాంతతను చేకూరుస్తుంది. అందుకే వర్షాకాలంలో దీనిని తప్పకుండా తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.శరీర శుద్ధి:



బోడకాకరకాయలను తీసుకోవడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలు మలం, మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతాయి. ఇది శరీరాన్ని శుభ్రపరుస్తుంది.దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ: రక్తపోటు (బీపీ), మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడంలో కూడా ఇది సహాయపడుతుంది. అందుకే ఖరీదైనప్పటికీ, బోడకాకరకాయలను మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిదని అంటారు.చర్మ, ఋతుక్రమ సమస్యలు: దీని రసం, వేపుడు వంటివి చర్మంపై మొటిమలు, దద్దుర్లు, అలర్జీలను నిరోధిస్తాయి. అలాగే, ఋతుక్రమ సమయంలో కడుపు నొప్పితో బాధపడేవారికి ఇది తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. బోడకాకరకాయను కూరగా, జ్యూస్‌గా లేదా వేపుడుగా ఎలా తీసుకున్నా ఆరోగ్యానికి మంచిదే. ఈ వర్షాకాలంలో ఈ పోషకవిలువలున్న కూరగాయను మీ ఆహారంలో భాగం చేసుకోండి.

## వీళ్లకు కొబ్బరి నీళ్లు విషం కంటే డేంజర్..!

మన గళం : కొబ్బరి నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వేసవి అయినా, శీతాకాలమైనా, ఉదయం ఖాళీ కడుపుతో లేదా రోజులో ఏ సమయంలోనైనా కొబ్బరి నీళ్లు తాగడం ఏ సీజన్‌లోనైనా ఆరోగ్యకరమైనదిగా నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో సహాయపడుతుంది. ఇందులో లభించే విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, రాగి, భాస్వరం, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. దీంతో పాటు కొబ్బరి నీళ్ల వినియోగం చర్మం, జుట్టుకు కూడా ప్రయోజనకరంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండిన కొబ్బరి నీళ్ళు తాగడం కొంతమందికి హానికరం కావచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అలాంటి వారిలో ముఖ్యంగా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదని చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని మూత్రపిండాలు ఫిల్టర్ చేయలేవు. డయాబెటిస్ ఉన్నవారు కొబ్బరి నీళ్ళు తీసుకోకూడదు. కొబ్బరి నీళ్ళలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో అందులో ఉండే కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. అటువంటి పరిస్థితిలో దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కొంతమందికి కొబ్బరి నీళ్లతో అలెర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటివాళ్లకు కొబ్బరి నీళ్ల వల్ల చర్మంపై దురద, ఎరుపుదనం కలుగుతుంది. అందువల్ల, కొబ్బరి నీళ్ళు తాగిన తర్వాత వాపు లేదా అలాంటి సమస్య



ఉన్నవారు దీనిని తినకూడదు. కొంతమందికి కొబ్బరి లేదా కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు కొబ్బరి నీళ్లు తాగడం హానికరం. కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ, చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన సందర్భాల్లో అనాఫిలాక్సిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మీకు కొబ్బరి నీళ్ల వల్ల అలెర్జీ ఉంటే, దూరంగా ఉండటమే మేలు. అధిక రక్తపోటు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదు. అందులో ఉండే పొటాషియం బీపీ మందులతో కలిపితే హాని కలుగుతుంది. అలాగే, లో బీపీ ఉన్నవారు కూడా కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు. కొబ్బరి నీళ్లు తీసుకోవడం వల్ల రక్తపోటు మరింత తగ్గుతుంది. ఇది తలతిరగడం, అలసట, మూర్ఛ వంటి సమస్యలకు దారితీస్తుంది. అందుకే లోబీపీ సమస్యతో బాధపడేవారు కొబ్బరి నీళ్లు తాగకండి.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

# శ్రీశైలం పు హుండీల లెక్కింపు



మనగళం శ్రీశైలం : ఈ రోజు (24.07.2025) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 4,17,61,215/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 27 రోజులలో (27.06.2025 నుండి 23.07.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 225 గ్రాముల 600 మిల్లీగ్రాముల బంగారు, 11 కేజీల 550 గ్రాముల వెండి అభించాయి. అదేవిధంగా 475 యుఎస్ఏ డాలర్లు, 70 యు.ఎ.ఇ దిర్హామ్స్, 1300 ఓమన్ బైసా, ఇంగ్లాండు ఫౌండ్స్ 2 సింగపూర్ డాలర్లు, 155 - కెనడా డాలర్లు, 305- ఆస్ట్రేలియా డాలర్లు, 40 50 %-% న్యూజిలాండ్ డాలర్లు, 5 - స్కాట్లాండ్ ఫౌండ్స్, 30- ఈరోస్, 1- సౌదీరియాల్స్, 51- కత్తార్ రియాల్స్, 1- మలేషియా రింగిట్స్, 200- ఇథియోపియన్ బిర్, 220 శ్రీలంక డాలర్లు, 160 నేపాల్ రూపాయలు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (24.07.2025) ఆర్.కె.ఎస్. కళానిలయం, సికింద్రాబాద్ వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, నటేశకౌత్వం, భో.. శంభో, మహాదేవశివ, లింగాష్టకం, అయిగిరినందిని తదితర గీతాలకు సహస్ర, లౌక్య, జ్యోతిర్మయి, అక్షరఅలేఖ్య, మైత్రి, స్వాతి, కిరణ్మయి తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ ??? పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమాలు




# శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారికి ఊయల సేవలి

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (25.07.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయల సేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరిగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.



# అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (25.07.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# బ్రిటన్ ఒప్పందంతో భారీగా తగ్గనున్న కార్లు, వైద్యపరికరాల ధరలు..!

మనగళం : భారత్, బ్రిటన్ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలు పరస్పరం పన్ను మినహాయింపుతో కూడిన అగ్రిమెంట్ చేసుకున్నాయి. రెండు దేశాల ప్రధానులు నరేంద్ర మోడీ, కీర్ స్టార్మర్‌ల సమక్షంలో గురువారం కేంద్ర వాణిజ్య మంత్రి పీయుష్ గోయల్, యూకే మినిస్టర్ జొనాథన్ రెనాల్డ్స్ సంతకాలు చేశారు. ఈ డీల్‌తో ఏడాదిలోనే రెండు దేశాల మధ్య రూ.29 లక్షల కోట్ల వ్యాపారం జరగనుంది అంచనా. యూరోపియన్ సభ్య దేశాల నుంచి యూకే బయటికి వచ్చిన పదేళ్లలో ఆ దేశంతో భారత్ చేసుకున్న అతిపెద్ద ఒప్పందం ఇదే. అందుకే భారత్, బ్రిటన్ వ్యాపార సంబంధాల పరంగా ఈ ఒప్పందం ఒక మైలురాయి లాంటిదని ప్రధాని మోడీ అన్నారు. మనదేశంలోని రైతులు, మత్సకారులు, చిన్న వ్యాపారసంస్థలు.. ఈ అగ్రిమెంట్ లబ్ది చేకూర్చనందని మోడీ పేర్కొన్నారు. ఈ డీల్ కారణంగా యూకేకు మనదేశం ఎగుమతి అయ్యే 99 వస్తువులు, ఇతరాలకు స్టాంపు డ్యూటీ, టారిఫ్‌లు వర్తించవు. ముఖ్యంగా జౌళీ ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, సీఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, లెదర్ వస్తువులు, ఇంజనీరింగ్ ప్రొడక్ట్స్ వంటి వాటికి ఇకపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.

# అది అసత్య కథనం

- సివిల్,క్రిమినల్ చర్యలు తీసుకుంటాం
- పరువు నష్టం దావా వేస్తాం
- కర్నూలు రేంజ్ డి.ఐ.జి.డాక్టర్ కోయ ప్రవీణ్



మన గళం,కర్నూలు క్రైం : తనపై ఓ పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా అసత్యమని కర్నూలు రేంజ్ డి.ఐ.జి.డాక్టర్ కోయ ప్రవీణ్ చెప్పారు. శుక్రవారం నగరంలోని స్థానిక బి.క్యాంప్ లో ఉన్న తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా పోలీసు విభాగం,అధికారులపై కొందరు అసత్య వార్తలు తరచుగా రాస్తున్నారన్నారు. సాధారణంగా ఇలాంటి అసత్య కథనాలు వచ్చినప్పుడు అధికారులెవరూ స్పందించరని, అయితే..ఇందులో ఎంత నిజముందో అని కొందరు యోచించే అవకాశముండడంతో తాను ఈ విషయంలో స్పందిస్తున్నానన్నారు. గతంలో తాను అధికారిగా పని చేసిన కాకినాడ,విశాఖపట్టణం ప్రాంతాల్లో అవకతవకలు జరిగాయన్న దాంట్లో వాస్తవం లేదన్నారు. విశాఖపట్టణంలో తాను అధికారిగా పని చేసిన సమయంలో నక్సల్స్ ప్రాబల్యం ఎక్కువగా ఉండేదని, దీంతో అక్కడ సాగవుతున్న గంజాయి తోటలను ధ్వంసం చేసే పరిస్థితులుండేవి కావన్నారు. దీంతో తాను గంజాయి రవాణా మార్గాలను సీజ్ చేసి, దాదాపుగా లక్ష కేజీల గంజాయిని జప్తు చేయడం జరిగిందన్నారు. ఇక కాకినాడ పోర్టులో డీజిల్ దొంగతనాలు జరిగేవని, వాటిని తాను నియంత్రించగలిగానన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడంతో తనపై పలువురు ఫిర్యాదు చేశారన్నారు. తాజాగా తనపై ఓ పత్రికలో తప్పుడు కథనం ప్రచురితమైందని, ఈ నేపథ్యంలో సంబంధిత సంస్థ,వ్యక్తులపై సివిల్,క్రిమినల్ కేసులు వేస్తామన్నారు. అంతే కాకుండా పరువు నష్టం దావా సైతం వేస్తామన్నారు. గతంలో ఓ విలేకరి ఇలాగే అసత్య కథనం రాస్తే చర్యలు తీసుకోగా సవరణ ఇచ్చారని, తనపై అసత్య కథనం రాసిన వారు సైతం సవరణ ఇస్తారని భావిస్తున్నాన్నారు.

# ఐఆర్‌డీఏఐ చైర్మన్‌గా అజయ్ సేథ్

మనగళం : భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) చైర్మన్‌గా ఆర్థిక శాఖ, ఆర్థిక వ్యవహారాల శాఖ మాజీ కార్యదర్శి అజయ్ సేథ్‌ను ప్రభుత్వం నియమించింది. నియామకాల వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఈ నియామకానికి ఆమోదం తెలిపింది. అధికార బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడు సంవత్సరాల కాలం లేదా 65 సంవత్సరాల వయసు నిండే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు ఆయన ఈ పదవిలో ఉంటారు. నాలుగు సంవత్సరాల పాటు కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి బాధ్యతలు నిర్వహించిన సేథ్ ఈ ఏడాది జూన్‌లోనే రిటైర్ అయ్యారు. దేబాశిష్ పాండా ఈ ఏడాది మార్చిలో పదవీ విరమణ చేసిన నాటి నుంచి ఐఆర్‌డీఏఐ చైర్మన్ పదవి ఖాళీగా ఉంది.



# పాత బంగారంతో కొత్త డిజైన్లు..! ఇప్పుడు ఇదే ట్రెండ్..!

మనగళం : బంగారం ధర రూ.లక్ష మార్క్‌ను చేరింది. దాంతో బంగారం కొనుగోలుదారులు తమ రూట్‌ను మార్చుకున్నారు. ప్రస్తుతం పాత ఆభరణాలను మార్చుకుంటూ కొత్త నగలను కొనేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ ట్రెండ్ మరింత బలపడింది. ప్రస్తుతం తమ వినియోగదారుల్లో 25శాతం మంది పాత ఆభరణాలను మార్చుకునేందుకు పోటీపడుతున్నారని, గతంలో ఈ సంఖ్య తక్కువగా ఉండేదని ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ చైర్మన్ రాజేష్ రోక్డే పేర్కొన్నారు. ఇంద్రియా ఆభరణాల బ్రాండ్ సీఈవో సందీప్ కోహ్లీ మాట్లాడుతూ పాత బంగారం మార్పిడి కార్యక్రమం తమ వ్యాపారాన్ని పెంచబోతుందన్నారు. వినియోగదారులు పాత ఆభరణాలను విలువైన ఆస్తిగా భావించి.. వాటిని కొత్త డిజైన్లతో మార్చుకుంటున్నారన్నారు. పాత బంగారం మార్పిడి ప్రోగ్రామ్ వినియోగదారులు కొత్త ఆభరణాలు కొనుగోలు చేసేందుకు సహాయపడుతుందన్నారు. పాత నగలు ఇచ్చి వినియోగదారులు కొత్త డిజైన్ నగలకు పూర్తిస్థాయి ధర చెల్లించకుండానే తీసుకోవచ్చన్నారు. వినియోగదారులకు కొత్త ఆభరణాలు తీసుకున్నామన్న సంతోషం ఉంటుందని సందీప్ కోహ్లీ పేర్కొన్నారు. బంగారం హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయడంతో.. వినియోగదారులు తమ బంగారాన్ని విక్రయిస్తున్న సమయంలో విలువైన ఆస్తిగా భావిస్తున్నారని తెలిపారు. వినియోగదారులు అభిరుచి, సందర్భానుసారంగా కొత్త బంగారం ఆభరణాలను పాతవాటితో రిప్లేస్ చేస్తున్నారని రాజేష్ రోక్డే తెలిపారు. అయితే, ఈ సందర్భంలో అందరూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ బంగారానికి హాల్ మార్క్ ఉందో లేదో నిర్ధారించుకోవాలన్నారు. నగల మార్పిడి, తయారీ ఖర్చులపై దృష్టి సారించాలన్నారు. పాత బంగారం మార్పిడి ఆఫర్స్‌ను పరిశీలించే సమయంలో జ్యువెల్లర్స్ 22 క్యారెట్స్ కంటే తక్కువ బంగారం ఉన్న ఆభరణాలపై కొంత డిడక్షన్ చేస్తారన్నారు. కొన్ని సందర్భాల్లో 22 క్యారెట్‌పై పూత వేసిన పాత ఆభరణాల్లో 22 క్యారెట్ కన్నా తక్కువ కరాటేజ్ ఉన్నప్పటికీ, దాన్ని గుర్తించడం కష్టమన్నారు. పాత బంగారం మార్పిడి ఆఫర్లను ఎంచుకునే ముందు వినియోగదారులు ఈ డిడక్షన్లను అర్థం చేసుకోవాలని సూచించారు.



# 54 శాతం పెరిగిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లాభం

మనగళం : కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో స్టాండ్‌ఎలోన్ ప్రాతిపదికన రూ.7,083 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.508 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే లాభం 54 శాతం వృద్ధి చెందగా ఆదాయం 49 శాతం పెరిగింది. ఈ కాలంలో న్యూట్రియంట్, అల్లైడ్ వ్యాపారాల ఆదాయం రూ.4,198 కోట్ల నుంచి రూ.6,311 కోట్లకు పెరగగా క్రాప్ ప్రొటెక్షన్ వ్యాపారం రూ.551 కోట్ల నుంచి రూ.724 కోట్లకు పెరగటం కలిసి వచ్చిందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో 7.5 లక్షల టన్ను ల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న ఫెర్టిలైజర్ గ్రాన్యులేషన్ ప్లాంట్‌ను ప్రస్తుత ఆర్థిక సంవ త్సరం చివరి త్రైమాసికంలో అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నట్లు తెలిపింది.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ...రాణించాలి

**– రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాల పంట పండాలి – పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, మూసామియ్య**






(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, మూసామియ్యలు పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల జిల్లా, నందికోట్కూరు నియోజకవర్గం, బ్రాహ్మణకోట్కూరు గ్రామంలో ఉన్న విస్ డమ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్,ట్రూ విజన్ గ్రూప్ ల ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు సైతం అవసరమేనన్నారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. ఈ నెల 26, 27వ తేదీల్లో విజయవాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని, తమ ప్రతిభా,పాటవాలను ప్రదర్శించి, కర్నూలు ఉమ్మడి జిల్లాలకు పతకాల పంట పండించాలని వారు క్రీడా కారులను కోరారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టంగ్ అసోసియేషన్ ప్రతినిధులు వేణు గోపాల్, కోచ్‌లు రేష్మ, లోకేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రెజ్లింగ్ దిగ్గజం హల్క్ ఇక లేరు..

మన గళం : ఫైట్‌తోనే కాదు ముచ్చటైన మీసాలతోనూ పాపులర్ అయిన హల్క్ హొగన్ కన్నుమూశాడు. అమెరికాకు చెందిన హల్క్ గురువారం గుండెపోటుతో మరణించాడు. 1980ల్లో ఓ వెలుగు వెలిగిన హల్క్ 71 ఏళ్ల వయసులో ఫ్లోరిడాలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచాడు. ఆయన మరణవార్తను డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ధ్రువీకరించింది. డబ్ల్యూడబ్ల్యూ హాల్ ఆఫ్ ఫేమ్‌లో ఒకడైన లెజెండరీ రెజ్లర్‌ను కోల్పోయామని సంతాపం తెలియజేస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. హల్క్ అసలు పేఉరు టెర్రీ జెనె బొల్లయ. 1935 ఆగస్టు 11న జార్జియాలోని అగస్తాలో జన్మించాడు హల్క్. రెజ్లింగ్ మీద ఆసక్తి పెంచుకున్న ఆయన 1970లో ప్రొఫెషన్‌గా బరిలోకి దిగాడు. 1980వ దశకంలో ఎదురులేని మల్లయోధుడిగా అవతరించిన హల్క్.. తన హ్యాండిల్ బార్ మీసాలతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. గ్లోబల్ సూపర్ స్టార్‌గా మారిన ఆయన 'డబ్ల్యూడబ్ల్యూఈ హాల్ ఆఫ్' ఫేమ్‌లో చోటు దక్కించుకున్నాడు. రింగ్‌లోకి దిగడమే ఆలస్యం ప్రత్యర్థులకు దడపుట్టించే హల్క్.. రింగ్ అవతల మాత్రం చాలా ప్రశాంతంగా ఉండేవాడు. ఆయన జీవిత సిద్ధాంతం కూడా చాలా సింపుల్. 'కష్టపడండి. ప్రార్దనలు చేయండి. విటమిన్లతో కూడిన ఆహారం తినండి. మీపై మీరు నమ్మకం కలిగి ఉండండి' అని తన అభిమానులకు.. ముఖ్యంగా పిల్లలతో తరచూ చెప్పేవాడు హల్క్.




# దీపక్‌హుడా బతికిపోయాడు.. వరదలో కాపాడిన పోలీసులు

మన గళం : హరిద్వార్: భారత కబడ్డీ మాజీ కెప్టెన్ దీపక్ హుడా ప్రాణాలతో బతికిపోయాడు. హరిద్వార్ దగ్గర గంగా నదిలో కొట్టుకుపోతున్న దీపక్‌ను ఉత్తరాఖండ్ పోలీసులు కాపాడిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియోను పోలీసులు సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో దీపక్.. మెహమ్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేశాడు. భారీ వరద నుంచి తనను కాపాడిన ఉత్తరాఖండ్ పోలీసులకు ఈ సందర్భంగా అతడు కృతజ్ఞతలు తెలిపాడు. ఇదిలాఉండగా ఎడతెరిపిలేని వర్షాలతో హిమాచల్ ప్రదేశ్‌తో పాటు ఉత్తరాఖండ్‌లో గంగా నది భీకర స్థాయిలో ప్రహిస్తున్నది.




# టెస్టుల్లో పంత్ రికార్డుల హోరు.. ఈసారి సెహ్వాగ్ రికార్డుకు ఎసరు..!





మన గళం : సుదీర్ఘ ఫార్మాట్‌లో రిషభ్ పంత్ ఆట ఓ రేంజ్‌లో ఉంటుంది. బజ్‌బాల్‌ను తలదన్నే విధ్వంసం అతడి సొంతం. విదేశీ గడ్డపై పరుగుల వరద పారించే పంత్ ఇప్పటికే పలు రికార్డులు బద్ధలు కొట్టాడు. ఇంగ్లండ్ పర్యటనలో రెచ్చిపోయి ఆడుతున్న ఈ చిచ్చరపిడుగు ఇప్పుడు మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఘనతపై గురి పెట్టాడు. మాంచెస్టర్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో కళ్లు చెదిరే రీతిలో బంతిని స్టాండ్స్‌లోకి పంపిన ఈ వికెట్ కీపర్.. 90 సిక్సర్లతో వీరూ రికార్డును సమం చేశాడు. తొలి రోజు కుడి పాదానికి గాయంతో మైదానం వీడిన పంత్.. శార్దూల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చాడు. జోఫ్రా ఆర్చర్ ఓవర్లో లెగ్ సైడ్ బంతిని సిక్సర్‌గా మలిచిన అతడు సెహ్వాగ్ తర్వాత 90వ సిక్సర్ బాదిన రెండో భారతీయుడిగా అవతరించాడు. రెండో ఇన్నింగ్స్‌లో మరొక్కటి కొట్టాడంటే భారత్ తరపున ఈ ఫార్మాట్లలో అత్యధిక సిక్సర్ల వీరుడిగా పంత్ పేరు రికార్డు పుస్తకాల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది.

ఎందుకంటే.. : అతడికి దరిదాపుల్లో ఎవరూ లేరు. సెహ్వాగ్ ఎప్పుడో వీడ్కోలు పలకగా.. ఈ ఏడాదే రోహిత్ శర్మ (88 సిక్సర్లు), మాజీ సారథి ఎంఎస్ ధోనీ( 78 సిక్సర్లు) సైతం రిటైర్ అయ్యాడు. ప్రస్తుతం 74 సిక్సర్లతో ఐదో స్థానంలో ఉన్న రవీంద్ర జడేజా ఇంకెన్ని రోజులు ఆడుతాడో చెప్పలేం. ఒకవేళ జడ్డూ వచ్చే ఏడాది వరకూ ఆడినా.. పంత్‌ను అందుకోలేడు. సో.. టెస్టుల్లో 'స్పైడీ' ఫీట్‌ను బీట్ చేసే ఇండియన్ ఉండరేమో.

మొదటి వికెట్ కీపర్.. : అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో వీరవిహారం చేస్తున్న పంత్ అసాధ్యమనుకున్న రికార్డులను తన వశం చేసుకుంటున్నాడు. మాంచెస్టర్ టెస్టులో హాఫ్ సెంచరీతో ఒకే సిరీస్‌లో అత్యధికంగా ఐదు పర్యాయాలు ఈ ఫీట్ సాధించిన భారత వికెట్ కీపర్‌గా రికార్డు నెలకొల్పాడు పంత్. ఫారుక్ ఇంజనీర్, ఎంఎస్ ధోనీలు నాలుగు అర్ధ శతకాలతో సంయుక్తంగా రెండో స్థానంలో కొనసాగుతున్నారు. ఫారుక్ 1972–73 పర్యటనలో ఇంగ్లండ్‌పైనే ఫిఫ్టీల మోత మోగించాడు. మహీ భాయ్ రెండుసార్లు నాలుగేసి హాఫ్ సెంచరీతో ఆస్ట్రేలియా(2008–09), ఇంగ్లండ్(2014)కు దడ పుట్టించాడు.

# సింధుకు షాకిచ్చిన ఉన్నతి.. క్వార్టర్స్‌కు సాత్విక్ జోడీ



మన గళం : భారత బ్యాడ్మింటన్ యువ సంచలనం ఉన్నతి హుడా తన కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శనను నమోదుచేసింది. చైనా ఓపెన్‌లో 17 ఏండ్ల ఈ అమ్మాయి.. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత, స్టార్ షట్లర్ పీవీ సింధుకు షాకిచ్చింది. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో ఉన్నతి.. 21–16, 19–21, 21–13తో తన (35) కంటే మెరుగైన ర్యాంకు కలిగిన సింధు (15)ను ఓడించి క్వార్టర్స్ చేరింది. ఇక ఈ విజయంతో ఉన్నతి.. చైనా ఓపెన్‌లో క్వార్టర్స్ చేరిన అత్యంత పిన్న వయస్కురాలిగా రికార్డులకెక్కింది. పురుషుల డబుల్స్ విషయానికొస్తే సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి ద్వయం 21–19, 21–19తో మౌలానా–కర్నండొ (ఇండోనేషియా)ను ఓడించి క్వార్టర్స్ చేరారు. పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్.. 21–18, 15–21, 8–21తో ఆరో సీడ్ చైనీస్ తైఫీ షట్లర్ చౌ టైన్ చెన్ చేతిలో పోరాడి ఓడాడు.







Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310